వాగ్వాదం చేసుకుంటున్న రెండు గ్రూపుల కాంగ్రెస్ నాయకులు

తూర్పుకోట కాంగ్రెస్‌లో గ్రూపు తగాదాలు

ఖిలావరంగల్, 19 : కాంగ్రెస్ పార్టీలో మరోసారి గ్రూపు తగాదాలు బయటపడ్డాయి. తూర్పుకోటలో మంత్రి జన్మదిన వేడుకల సందర్భంగా ఆ పార్టీ నాయకులు రెండు గ్రూపులుగా విడిపోయారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన కార్యకర్తలు, నాయకులు, కార్పొరేటర్ భర్త బోగి సురేశ్ ఒక వర్గంగా, మొదటి నుంచి కాంగ్రెస్‌లో ఉంటున్న వారు మరో వర్గంగా విడిపోయారు. అవకాశవాద రాజకీయంతో పార్టీలో చేరి పెత్తనం చలాయిస్తున్నారని, తమకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదంటూ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు బోయిన దూడయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బెడిద వీరన్నతోపాటు మరి కొంత మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు హనుమాన్ జంక్షన్‌లో పోటాపోటీగా మంత్రి జన్మదిన వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలో ఓ వర్గం నిర్వహించిన బర్త్ డే వేడుకలకు అతిథిగా వచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నవీన్‌రాజ్ సమక్షంలోనే ఇరు వర్గాలు వాగ్వావాదానికి దిగాయి. దీంతో ఆయన ఇద్దరికి సర్ది చెప్పారు. సమన్వయం పాటిస్తూ కలిసి పని చేయాలని సూచించారు.

నరేందర్‌కు రాఖీ కడుతున్న మహిళలు

ఆత్మీయతకు ప్రతీక రాఖీ పండుగ

గిర్మాజీపేట, ఆగస్టు 19 : సోదరసోదరీమణుల వాత్సల్యానికి ప్రతీక రాఖీ పండుగ అని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. సోమవారం ఆయనకు రాఖీ కట్టడానికి వచ్చిన మహిళా కార్యకర్తలతో శివనగర్‌లోని తన ఇళ్లు సందడిగా మారింది. మహిళా కార్యకర్తలు నరేందర్‌కు రాఖీ కట్టగా, అందుకు బహుమతిగా ప్రతి ఒక్కరికీ చీరెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు టీ రమేశ్‌బాబు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

వైద్యశిబిరం ముగింపు సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగరాజు

ముగిసిన కంటి వైద్యశిబిరం

వైద్యులను సన్మానించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

వర్ధన్నపేట, ఆగస్టు 19: మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహించిన కంటి వైద్యశిబిరం సోమవారం ముగిసింది. శంకర నేత్రాలయ కంటి వైద్యశాల, నాట్యజ్యోతి కూచిపూడి డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో వైద్యులు పది రోజుల పాటు పలువురు స్థానికులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరై వైద్యులు, నిర్వాహకులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వర్ధన్నపేట పట్టణం, చుట్టూ ఉన్న తండాల ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే టీ రాజేశ్వర్‌రావు, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ కాళీప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్ అరుణ, రిటైర్డ్ ప్రొఫెసర్ పాండురంగారావు, లీగల్ సెల్ రాష్ట్ర నాయకుడు నిమ్మాని శేఖర్‌రావు, స్థానిక నాయకులు రాజిరెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా కార్యదర్శిగా గోకె వెంకటేశ్

వెంకటేశ్

అనిల్‌కుమార్

పోచమ్మమైదాన్, ఆగస్టు 19 : బీజేపీ వరంగల్ జిల్లా కార్యదర్శిగా వరంగల్ దేశాయిపేట 12వ డివిజన్‌కు చెందిన గోకె వెంకటేశ్‌ను సోమవారం నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో పదవి అప్పజెప్పిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

బీజేపీ రాయపర్తి మండల అధ్యక్షుడిగా అనిల్‌కుమార్

రాయపర్తి : మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో సోమవారం మండల నూతన అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన ఏబీవీపీ, బీజేవైఎం సంఘాల సీనియర్ కార్యకర్త నూనె అనిల్‌కుమార్‌యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం అనిల్‌కుమార్‌ను యాదవ్‌ను జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కక్ర శ్రీనివాస్ రెడ్డితోపాటు బీజేవైఎం రాష్ట్ర కో ఆర్డినేటర్ ఎనగందుల శ్రావణ్‌కుమార్, ప్రతినిధులు రాపాక ప్రశాంత్‌కుమార్, పెండ్యాల గణేశ్ ఘనంగా సత్కరించారు.

జంధ్యాధారణ

పోచమ్మమైదాన్/వర్ధన్నపేట, ఆగస్టు 19 : పద్మశాలీ సంఘం వరంగల్ జిల్లా శాఖ అధ్యక్షుడు ఆడెపు రవీందర్ ఆధ్వర్యంలో రాఖీ, జంధ్యాల ధారణ మహోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. సంఘం నాయకులు వడ్నాల నరేందర్, గోరంటల రాజు, జీ నరేందర్‌కుమార్, శామంతుల శ్రీనివాస్, మార్గ యెల్లయ్య, రాజగోపాల్, సుధాకర్, కుసుమ సతీశ్, బేతి అశోక్ బాబు, డీ సత్యనారాయణ, బచ్చు ఆనందం పాల్గొన్నారు. వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద మార్కండేయస్వామి ఆలయంలో సోమవారం జంధ్యాల మార్పిడి కార్యక్ర మాన్ని నిర్వహించారు. వేదపం డితుడు భీమయ్య శాస్త్రి సమక్షం లో దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పండితులు వేదాలు చదువుతుండగా పద్మ శాలీలు సామూహికంగా జంధ్యాలను మార్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘం ప్రతినిధులు బేతి సాంబయ్య, బేతి రమేశ్, ఇతర సంఘం నాయకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.

NT-325790-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

ఓటరు జాబితా రూపకల్పనకు సహకరించాలి

- 1500 మంది ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ
- డిసెంబర్ 24 లోపు అభ్యంతరాల స్వీకరణ
- కలెక్టర్ సత్య శారదాదేవి

రాఖీ కడుతున్న కలెక్టర్ సత్య శారదాదేవి

ఖిలావరంగల్, ఆగస్టు 19 : ఓటరు జాబితా - 2025ని పారదర్శకంగా రూపొందించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కలెక్టర్ సత్యశారదాదేవి కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి వివిధ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఓటరు జాబితా సవరణను కట్టుదిట్టంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటరు జాబితాలో చోటుకల్పించేలా జిల్లా యంత్రాంగానికి సహకరించాలన్నారు. నేటి నుంచి అక్టోబర్ 28 వరకు ప్రీ రివిజన్ నిర్వహిస్తామన్నారు. అక్టోబర్ 29న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసి, నవంబర్ 28 వరకు ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరిస్తామన్నారు. శనివారం, ఆదివారం ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. డిసెంబర్ 24లోపు అభ్యంతరాలు, ఓటరు క్లెయిమ్స్‌ను పూర్తి స్థాయిలో పరిష్కరించి, జనవరి 6, 2025న తుది ఓటరు జాబితాను రూపొందిస్తామన్నారు. నేటి నుంచి అక్టోబర్ 18, 2024 వరకు బూత్ స్థాయి అధికారులు పోలింగ్ కేంద్రాల వారీగా ఇంటింటికీ తిరుగుతూ ఓటరు ధ్రువీకరణ చేపట్టాలని, ఓటరు జాబితాలో అవసరమైన చోట పాత ఫొటోలను తొలగించి నూతన ఫొటోలు అప్లోడ్ చేస్తారని చెప్పారు. జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా చూడాలన్నారు. లాజికల్ పొరపాట్లు, డెమో గ్రాఫికల్ పొరపాట్లను పూర్తి స్థాయిలో సవరిస్తున్నట్లు చెప్పారు. మరణించిన లేదా శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్ల వివరాలను జాబి తా నుంచి ఫాం -7 ద్వారా తొలగిస్తామన్నారు. 1500 మంది ఓటర్లకు మించి ఉన్న పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరించి అవసరమైన చోట నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పిస్తామన్నారు. ఓటర్ జాబితాలో ఉన్న మల్టీ ఎంట్రీలను తొలగించాలని, అలాగే ఓటరు కార్డుపై ఉన్న పొరపాట్లు పరిష్కరించేందుకు సహకరించాలని పార్టీల ప్రతినిధులకు కలెక్టర్ సూచించారు. అనంతరం కలెక్టర్ వివిధ పార్టీలకు చెందిన ప్రతినిధులకు రాఖీ కట్టారు. సమావేశంలో ఐఎన్‌సీ నుంచి ఈవీ శ్రీనివాసరావు, నిహాల్, బీజేపీ నుంచి హరిశంకర్, ఏఐఎంఐఎం నుంచి ఫైజ్ ఉల్లాహ్, టీడీపీ నుంచి శ్యాం, వైఎస్సార్‌పీఎస్ నుంచి రజనీకాంత్ పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీలను పరిష్కరించాలి

ఖిలా వరంగల్ : ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సత్య శారదాదేవి అన్నారు. సోమవారం వరంగల్ కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో 19 దరఖాస్తులు వచ్చాయి. వాటిని సంబంధిత శాఖల అధికారులకు సిఫారసు చేశారు. మానవతా దృక్పథంతో త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. పరిష్కరించడానికి వీలు లేని అర్జీని దరఖాస్తుదారుడికి అర్థమయ్యేలా వివరించాలన్నారు. అందుకు గల కారణాలను స్పష్టంగా చెప్పాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్డీవో కౌసల్యాదేవి, జడ్పీసీఈవో రామిరెడ్డి, ఆర్డీవో కృష్ణవేణి తదితరులున్నారు.

పనులు పూర్తి చేసి ట్రయల్ రన్ నిర్వహించాలి

గీసుగొండ : బిల్లులు రాక ఇబ్బందిపడుతున్నామని, బిల్లులు ఇప్పిస్తే మోటర్లు బిగించి ట్రయల్ రన్ నిర్వహిస్తామని కలెక్టర్ సత్యశారదతో కాంట్రాక్టర్ చెప్పారు. సోమవారం మండలంలోని కోనాయిమాకుల లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను ఆమె పరిశీలించారు. పనుల జాప్యానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మోటర్లు బిగించి ట్రయల్‌రన్ నిర్వహించాలని ఎస్సారెస్పీ అధికారులకు సూచించారు. పెండింగ్ బిల్లుల విషయంలో ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌కు లేఖ పంపుతామని పనులను ఆపొద్దన్నారు. ఎస్సారెస్పీ అధికారులు ప్రాజెక్టు పనులపై పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలన్నారు. కాల్వ నిర్మాణ పనుల్లో వేగం పెంచడం, భూసేకరణ, ఇతర ఇబ్బందులుంటే తన దృష్టికి తేవాలన్నారు. ఆదివారం పరకాలలో జరిగిన సమీక్షలో ప్రాజెక్టు పనులు వెంటనే పూర్తి చేయాలని మంత్రి ఆదేశించినట్లు తెలిపారు. మరో 2 కిలో మీ టర్ల కాల్వ తవ్వకం పనులను నెల రోజుల్లో పూర్తి చేయాలని సూచించారు. డీఈ రామకృష్ణ, ఏఈ కిరణ్మయి, ఆర్ఐ సాంబయ్య, సర్వేయర్ గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సంతోషిమాత జన్మదిన వేడుకలు

ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

గిర్మాజీపేట, ఆగస్టు 19 : సంతోషిమాత జన్మదినం సందర్భంగా సోమవారం హంటర్‌రోడ్‌లోని సంతోషిమాతా దేవాలయంలో అమ్మవారి విగ్రహాన్ని అర్చకులు ధారా రాజు రంగురంగుల పూలతో అలంకరించారు. వెయ్యి కొత్త రూపాయి బిళ్లలతో అభిషేకం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా, నిర్వాహకులు ధారా శ్రీనాథ్-లలిత దంపతులు, పూర్ణ వారికి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా వసతులు కల్పించారు.

అంధుల పాఠశాలలో అన్నదానం

విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న ప్రిన్సిపాల్ కుటుంబ సభ్యులు

పోచమ్మమైదాన్, ఆగస్టు 19 : యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ ఆధ్వర్యంలో ఆటోనగర్‌లోని లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాలలో సోమవారం అన్నదానం నిర్వహించారు. వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బైరి ప్రభాకర్-వసంతదేవి దంపతుల కుమార్తె శ్రావ్య పుట్టిన రోజు సందర్భంగా భోజనం ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో పులి కిరణ్‌కుమార్, రాజశేఖర్, అశోక్‌కుమార్, సాయి చరణ్, శివకుమార్, ఫౌండేషన్ అధ్యక్షుడు కొత్తకొండ అరుణ్‌కుమార్, కానిస్టేబుళ్లు కన్నె రాజు, బొట్టు కమలాకర్, కోలా రాజేశ్, ఉపాధ్యాయుడు సుమన్ పాల్గొన్నారు.

పాపం.. ఆటోనగర్ కార్మికుడు

- అనారోగ్యంతో మృతి
- రోడ్డుపై డబ్బాలో మృతదేహం
- కంట తడిపెట్టించిన భార్య, కొడుకు రోదన
- విరాళాలు సేకరించి, అంత్యక్రియలు

పోచమ్మమైదాన్, ఆగస్టు 19: వరంగల్ ఆటోనగర్‌లో అనారోగ్యతంతో ఓ కార్మికుడి మృతిచెందాడు. అద్దెకున్న ఇంటివాళ్లు శవాన్ని తీసుకరానివ్వకపోవడంతో గత్యంతరం లేక తాను పనిచేస్తున్న డబ్బాలోనే మృతదేహాన్ని ఉంచాల్సి వచ్చింది. జానెడు జాగలో వేసుకున్న డబ్బాలోనే నిర్జీవంగా ఉన్న భర్త చూసి భార్య, కుమారుడు భోరున విలపించడం స్థానికులను కలిచివేసింది. వరంగల్ ఆటోనగర్‌లో ఆలేటి స్వామి (58) 40 సంవత్సరాల నుంచి ఆర్టిస్టుగా పనిచేస్తున్నాడు. తనకున్న చేతికళా నైపుణ్యంతో వాహనాలకు నంబర్లు వేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఆర్థిక స్థోమత లేని ఆయన సొంత గూడు లేకపోవడంతో కొత్తవాడలోని అద్దె ఇంట్లో నివాసముంటూ, బతుకుదెరువు కోసం ఆటోనగర్ రోడ్డులోని మురికికాల్వపై చిన్నపాటి డబ్బా వేసుకొని బతుకు బండి లాగిస్తున్నాడు. అతడి పెద్దకుమారుడు 8 సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతిచెందాడు. ఆర్థికంగా చితికిపోతున్న ఆటోనగర్ కార్మికుడు స్వామి అనారోగ్యంతో సోమవారం తనువు చాలించాడు. మృతదేహాన్ని అద్దె ఇంట్లోకి తీసుకురావడానికి యజమానులు నిరాకరించారు. మా ఇంట్లో శుభకార్యం ఉందని చెప్పడంతో వారు గత్యంతరం లేక రోడ్డుపై ఉన్న రేడియం స్టిక్కర్ డబ్బాలోనే మృతదేహాన్ని ఉంచాల్సి వచ్చింది. భార్య, కుమారుడు డబ్బాలో ఉన్న శవాన్ని చూసి గుండెలవిసేలా విలపించారు. వారి చేతిలో చిల్లిగవ్వకూడా లేదని తెలుసుకున్న యూనియన్ నాయకులు ముందుకొచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. దాదాపు రూ.12వేల వరకు విరాళాలు సేకరించి, కొత్తవాడ శ్మశాన వాటికలో అంత్యక్రియలు చేయించారు. సొంత ఇల్లు లేకుండా, ఆర్థికంగా చితికిపోయిన స్వామి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని యూనియన్ నాయకుడు ఎండీ రియాజుద్దీన్ ప్రభుత్వాన్ని కోరారు.


డబ్బాలో ఉంచిన మృతదేహం వద్ద రోదిస్తున్న భార్య, బంధువులు

తప్పుడు నంబర్ ప్లేట్లు అమర్చితే కఠిన చర్యలు

ఖిలా వరంగల్, ఆగస్టు 19: వాహనాలకు తప్పుడు నంబర్ ప్లేట్లను అమర్చి నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎంవీఐలు జయపాల్‌రెడ్డి, శోభవన్‌బాబు హెచ్చరించారు. సోమవారం వరంగల్ ఆర్టీఏ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫిట్‌నెస్, బీమా, త్రైమాసిక పన్నులు చెల్లించకుండా కొంతమంది లారీ ఓనర్లు కరెక్టు డాక్యుమెంట్లు కలిగి ఉన్న లారీల నంబర్ పేట్లను అమర్చి ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారన్నారు. బొల్లికుంట నుంచి ఖానాపూర్‌కు యూరియా లోడుతో వెళ్తున్న ఏపీ 16 టీబీ 1399 నంబరు గల లారీని ఆపి తనిఖీ చేయగా చాలా విషయాలు బయటకు వచ్చాయన్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న ఓనర్లపై శాఖాపరంగా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వరంగల్ కేంద్రంగా కొన్ని లారీలకు తప్పుడు నంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసి హనుమకొండ, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ జిల్లాలో నడుపుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఇదే విషయాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి సమాచారం ఇచ్చామన్నారు. లారీ ఓనర్లు తమ పద్ధతులు మార్చుకోవాలని, ఒక లారీ నంబర్ మరొక లారీకి అమర్చి నడుపుతున్న లారీలు పదుల సంఖ్యలో ఉన్నట్లు గుర్తించామని, వాటిపై నిఘాను పటిష్టం చేశామన్నారు.

నగరంలో దంచి కొట్టిన వాన

మురికివాడలను తలపిస్తున్న నగర రోడ్లు

గిర్మాజీపేట : జలమయమైన బట్టలబజార్ ప్రధాన రహదారి

గిర్మాజీపేట, ఆగస్టు 19 : నగరంలోని స్టేషన్‌రోడ్, ఎస్వీఎన్‌రోడ్, బట్టలబజార్ ప్రాంతాల్లో చినుకుపడితే చిత్తడి మారుతున్నది. డ్రైనేజీల్లోని వ్యర్థాలు రోడ్లమీదకి వచ్చి మురికివాడలను తలపిస్తున్నాయి. సోమవారం సాయంత్రం కుండపోతగా కురిసిన వర్షానికి బట్టలబజార్‌లోని పలు షాపుల్లోకి, రహదారిపై వర్షపు నీరు చేరి ఇటు వ్యాపారులు, అటు కస్టమర్లు, బాటసారులు, వాహనదారులు ఇబ్బందిపడ్డారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పందించి డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయాలని స్థానిక ప్రజలు కోరారు.

లోతట్టు ప్రాంతాలు జలమయం

ఖిలా వరంగల్ : వరంగల్ నగరంలో సోమవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వానకాలం మొదలైన తర్వాత తొలిసారి శివనగర్‌కు వరద తాకడి మొదలైంది. బీసీ హాస్టల్ లైన్, ఏకశిల స్కూల్ తదితర ప్రాంతాల్లో వర్షం నీరు రోడ్లపై మోకాలు లోతు వరకు ప్రవహించింది.

పేకాటరాయుళ్ల అరెస్ట్

వర్ధన్నపేట, ఆగస్టు 19 : మండలంలోని కొత్తపల్లి శివారులో సోమవారం సాయంత్రం పోలీసులు పేకాట స్థావరంపై దాడులు నిర్వహించారు. కొత్తపల్లి శివారులో పలువురు పేకాడుతున్నారనే విశ్వసనీయ సమాచారంతో దాడి చేయడంతో యువకులు పారిపోయేందుకు ప్రయత్నించారు. ఎస్ఐ ప్రవీణ్, సిబ్బంది వారిని పట్టుకొని రూ.10,170 నగదు, రెండు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. పేకాడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారు..

మాట్లాడుతున్న మసీదు కమిటీ సభ్యులు

కరీమాబాద్, ఆగస్టు 19 : ఎలాంటి అధికారం లేకున్నా తన్వీర్ అనే వ్యక్తి మసీద్, ఖబ్రస్తాన్ పేరుతో డబ్బులను వసూలు చేస్తూ అధికారులను తప్పుదోవ పట్టించేలా ఫిర్యాదులు ఇస్తూ ఇబ్బందిపెడుతున్నాడని మసీద్ అధ్యక్షుడు సయ్యద్ అర్ఫత్‌అలీ ఆరోపించారు. సోమవారం ఫోర్టు రోడ్డులోని మసీదులో ఆయన మాట్లాడుతూ.. మసీద్‌లో సీసీ కెమెరాలను ధ్వంసం చేశారని, బ్యాంకులో డబ్బులు వాడుకున్నారని కమిటీపై తన్వీర్ తప్పుడు ఆరోపణలు చేస్తూ ఫిర్యాదు చేశాడన్నారు. బ్యాంకులోని డబ్బులను మసీదు కోసం వాడుకునే హక్కు, అధికారం ఉందన్నారు. అలాగే సీసీ కెమెరాలను ఎవరూ ధ్వంసం చేయలేదన్నారు. ఆయన పేదల వద్ద వేల రూపాయలను అక్రమంగా వసూలు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా ముత్తవల్లిగా తన పేరును అక్రమంగా నమోదు చేసుకున్నారన్నారు. అతడిపై పోలీసులు, వక్ఫ్‌బోర్డు అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. తప్పుడు ఆరోపణలు చేసిన తన్వీర్ బహిరంగ చర్చకు రావాలని, లేనిపక్షంలో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ కోశాధికారి సయ్యద్ ఇబ్రహీం, ఉపాధ్యక్షులు షౌకత్‌అలీ, జబ్బార్, మహబూబ్ జానీ, హసన్‌అలీబేగ్, మాషుఖ్, అష్రఫ్, అమ్జద్, మగ్దూం, అరిఫుద్దీన్, జాకీఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్లు ఆర్థికంగా బలోపేతం కావాలి

నర్సంపేట, ఆగస్టు 19 : ఫొటోగ్రాఫర్లు ఆర్థికంగా బలోపేతం కావాలని ఫొటోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గిరగాని దుర్గేశ్‌గౌడ్ అన్నారు. ఫొటోగ్రాఫర్స్ డే సందర్భంగా సోమవారం నర్సంపేటలో జెండాను ఎగురవేశారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గట్ల అమరేందర్, ప్రధాన కార్యదర్శి దొంతి సంతోష్‌గౌడ్, కోశాధికారి టీ సోమేశ్వర్, ఉపాధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, సయ్యద్ జావిద్, అల్లంపెల్లి నరేశ్, బండారు సురేశ్, కే శంకర్, బేతివిశ్వబంధు, బేతి కన్నయ్య, టీ శివ, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

చెన్నారావుపేటలో..

చెన్నారావుపేట : ఫొటోగ్రఫీ డేను చెన్నారావుపేట మండల ఫొటో, వీడియో గ్రాఫర్లు సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండల అధ్యక్షుడు పుట్ట రాజు జెండాను ఆవిష్కరించారు. అనంతరం మండల సీనియర్ ఫొటోగ్రాఫర్ నరసింహరాములును సన్మానించారు. ఈ కార్యక్రమంలో దొంతి సతీశ్‌గౌడ్, రాజు, మండ కార్తీక్‌గౌడ్, లక్ష్మణ్, రాజు, రవి, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండలో..


నర్సంపేట : జెండా ఎగురవేస్తున్న ఫొటోగ్రాఫర్లు

నెక్కొండ : మండల కేంద్రంలో నిర్వహించిన ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకల్లో ఎస్సై మహేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మారుతన్న ట్రెండ్‌కు అనుగుణంగా ఫొటోగ్రఫీలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బిర్రు వేణు, కార్యదర్శి బానోత్ దేవేందర్, కోశాధికారి వినోద్, గౌరవ సభ్యులు టీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలి

ఖానాపురం : ఫొటోగ్రాఫర్లకు ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని ఫొటోగ్రాఫర్ల సంఘం మండల అధ్యక్షుడు తడుగుల స్వామి కోరారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో జెండా ఎగరేశారు. కార్యక్రమంలో భయ్యా స్వామి, తూడి కోటి, కుమార్, వెంకటేశ్, నాగరాజు, శ్రీను, రాజు, ప్రవీణ్, వాసు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

మహిళల కోసం కొత్త చట్టం తీసుకురావాలి

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

వరంగల్ చౌరస్తా, ఆగస్టు 19 : కోల్‌కతాలో జరిగిన ఘటనను దృష్టిలో ఉంచుకొని మహిళలు, వైద్యుల రక్షణకు కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎంజీఎం దవాఖానలోని గాంధీ విగ్రహం ఎదుట కాకతీయ మెడికల్ కళాశాల విభాగం జూనియర్ డాక్టర్లు నిర్వహిస్తున్న ఆరో రోజు నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జూనియర్ డాక్టర్ల ఆందోళనకు మద్దతు తెలియజేశారు. 'అభయాకీ భాయ్' కార్యక్రమంలో ఆయన పాల్గొని వైద్యవిద్యార్థినిలతో రాఖీ కట్టించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ మురళి, ఆర్ఎంవోలు, విభాగాధిపతులు, పలువురు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

సంప్రదాయంగా ఆలయానికి రావాలి

ఆలయం వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

కరీమాబాద్, ఆగస్టు 19 : సంప్రదాయబద్ధంగా రావాలని ఎస్ఆర్ఆర్‌తోటలోని శ్రీదుర్గామల్లేశ్వరస్వామి ఆలయంలో ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. నుదిటన కుంకుమ, సంప్రదాయ దుస్తుల్లో రావాలని, లేకపోతే ఆలయ ప్రవేశం లేదని, మహిళలు గాజులు లేకుండా, జుట్టు విరబోసుకొని రావొద్దని అందులో పేర్కొన్నారు. ఆలయానికి వచ్చే భక్తులు నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరుతూ సోమవారం ఆలయం ఆవరణలో ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు.

బత్తిని అఖిల్‌కు కేక్ తినిపిస్తున్న నవీన్‌రాజ్

ఘనంగా మంత్రి జన్మదిన వేడుకలు

కరీమాబాద్, ఆగస్టు 19 : రాష్ట్ర దేవాదాయ, అటవి, పర్యాటక శాఖ మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలు అండర్ రైల్వే గేట్ ప్రాంతంలోని వాడవాడలా ఆ పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. 40వ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్, మాజీ కో ఆప్షన్ సభ్యురాలు బత్తిని వసుంధర, యువ నాయకుడు బత్తిని అఖిల్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో కాంగ్రెస్ నాయకుడు గోపాల నవీన్‌రాజ్ కేక్ కట్ చేశాడు. కార్పొరేటర్ పల్లం పద్మ 32వ డివిజన్‌లో కేక్‌కట్ చేశారు. ఉర్సులో గడ్డం యుగేందర్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. 39వ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ మేడిది రజిత ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఫోర్టు రోడ్డులోని ఈద్గాలో ఈద్గా అధ్యక్షుడు ఎంఏ జబ్బార్ ఆధ్వర్యంలో మంత్రి సురేఖ జన్మదిన వేడుకలు నిర్వహించారు.

విద్యుదాఘాతంతో గేదెలు మృతి

నల్లబెల్లి, ఆగస్టు 19: విద్యుదాఘాతంతో రెండు గేదెలు మృతి చెందిన ఘటన మండలంలో సోమవారం జరిగింది. కన్నారావుపేట గ్రామానికి చెందిన పల్నాటి మూర్తికి చెందిన జెర్సీ ఆవు, మరో గేదెను అర్శనపెల్లిలో ఓ వ్యక్తి వద్ద కాపునకు ఉంచాడు. అయితే, సోమవారం గేదెలను మేత కోసం ఇడువగా, తెగిపోయిన కరెంట్ వైర్లు తగిలి జెర్సీఆవు, గేదె మృతి చెందాయి. వీటి విలువ రూ.లక్షా30వేలు ఉంటుందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.

కాశీ విశ్వేశ్వరుడికి అభిషేకం

కాశీబుగ్గ, ఆగస్టు 19 : రాఖీ పౌర్ణమి సందర్భంగా కాశీబుగ్గలోని కాశీవిశ్వేశ్వరస్వామి దేవాలయంలో స్వామివారికి 9 కిలోల నెయ్యి తో అభిషేకం నిర్వహించారు. అలాగే 75 కిలోల బియ్యంతో అన్నాభిషేకం చేసి, భక్తులకు వితరణ చేపట్టారు. కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్, మండల శ్రీరాములు, కృష్ణమూర్తి, కొమురయ్య, వైకుంఠం, ప్రభాకర్, రమేశ్ పాల్గొన్నారు.

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు

విగ్రహ ప్రతిష్ఠాపనను జయప్రదం చేయాలి

కరీమాబాద్, ఆగస్టు 19 : నగరంలోని 39వ డివిజన్ కాశీకుంట, విద్యానగర్‌లో కట్ట మైసమ్మ తల్లి దేవాలయ ప్రారంభోత్సవంతోపాటు విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలను విజయవంతం చేయాలని దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు కోరారు. ఈ మేరకు సోమవారం సభ్యులు కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 19 నుంచి 21 వరకు పూజా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు కావేటి శంకర్, ఉపాధ్యక్షురాలు సవరం రంజిత, ప్రధాన కార్యదర్శి అచ్చ వినోద్‌కుమార్, సహాయ కార్యదర్శి పింగిలి యాకయ్య, సహాయ కోశాధికారి ఆడెపు లక్ష్మణ్ పాల్గొన్నారు.

నేటి నుంచి బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాలు

కాశీబుగ్గ : గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్ పరిధిలోని కొత్తపేటలో మంగళవారం నుంచి గ్రామ దేవాలయాల అభివృద్ధి కమిటీ, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో బొడ్రాయిని ప్రతిష్ఠిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు సమయపాలన పాటించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

రంగశాయిపేట వాసులకు అవార్డులు

కరీమాబాద్, ఆగస్టు 19 : ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగార్జున యూనివర్సిటీ గుంటూరు ఆధ్వర్యంలో పలు విభాగాల్లో పోటీలను నిర్వహించారు. ఇందులో రంగశాయిపేటకు చెందిన బొల్లెపల్లి రాజు తీసిన ఫొటోకు ద్వితీయ బహుమతి, మరో ఫొటో గ్రాఫర్ వనం శరత్‌బాబుకు కలర్ విభాగంలో బెస్ట్ ఇమేజ్ అవార్డు లభించాయి. వీరికి ఏపీ శాసన సభ సభ్యుడు మండలి బుద్ధప్రసాద్ అవార్డులను అందజేశారు.

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ వేడుకలు

రాయపర్తి : మండల కేంద్రంలో సోమవారం ఫొటోగ్రాఫర్స్ అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు పోగులకొండ అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఫొటోగ్రఫీ పితామహుడు డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఫొటో, వీడియో గ్రాఫర్లు బూరుగు నవీన్ గౌడ్, ఆకారపు విష్ణు, గోరంట్ల ప్రభాకర్, మొరుపోజు రాజశేఖర్, గాజుల రాజు, పాము భరత్, గజవెల్లి ప్రసాద్ పాల్గొన్నారు.